నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత

నవతెలంగాణ-బోథ్



మండల మండలంలోని ఘన్‌పూర్ అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం పోలీసులు తనిఖీలు చేశారు. ఈ క్రమంలోనే ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకుకెళ్తున్న రూ.85 వేలను పోలీసులు సీజ్ చేశామని ఎస్సై రాము తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిన్వట్ నుండి తెలంగాణకు కారులో ఆధారాలు లేకుండా రూ.85వేలను తీసుకెళ్తుండగా పట్టుకున్నామని పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు రూ.49 వేల కంటే ఎక్కువ తీసుకెళ్లాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌టీ టీం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలు ప్రతి కుటుంబానికి అందిస్తాం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారంటీలను ప్రతి ఒక పథకాన్ని ప్రతి కుటుంబానికి అందిస్తామని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, కాంగ్రెస్ ఆదివాసీ ఎస్టీ చైర్మెన్ సెడ్మకి ఆనంద్‌రావ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గుండంలొద్ది, గంగారాంగూడ, దోడరాగూడ గ్రామాల్లో, ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 10 సంవత్సరాల్లో బీజేపీ, బీఆర్ఎస్ పాలనల్లో చేసిందేమి లేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గ్రామాల పునర్నిర్మాణ ప్రక్రియ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సామాజిక ఉద్యమాల నుంచి వచ్చిన, విద్యావంతురాలు ఆత్రం సుగుణకు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో పార్లమెంటుకు పంపాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నాయకులు, గ్రామ పటేలు, మండల నాయకులు, గంగారాం పటేల్, మండల ప్రెసిడెంట్ కుమ్రం భీంరావు, సుంగు, కుమ్రం ఉద్ధవ్ పాల్గొన్నారు.

కండువా మారుతోంది..!



- ద్వితీయ శ్రేణి నాయకులపై పార్టీల దృష్టి
- అధికార పక్షం వైపు ఎక్కువ మంది చూపు
- ఉమ్మడి జిల్లాలో ఊపందుకున్న చేరికల పర్వం
- రసవత్తరంగా మారుతున్న లోక్‌సభ సమరం

ఒకప్పుడు పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా..అదే పార్టీలో ఉండేవారు. అధికారంతో సంబంధం లేకుండా రాజకీయమే పరమావధిగా భావించేవారు. ఏండ్ల తరబడి ప్రతిపక్షంలో ఉంటూ ప్రజా సమస్యలపై అధికార పక్షాలను నిలదీసేవారు. కానీ కొన్నేండ్లుగా రాజకీయం పూర్తిగా మారిపోయింది. ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులోకి చేరిపోవడం సాధారణ విషయంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనూ ఈ తంతు కొనసాగడం చర్చనీయాంశమవుతోంది. ఎన్నికలు వచ్చిన ప్రతి సారి ఎవరు ఏ పార్టీలో ఉంటారో అంతుచిక్కని వ్యవహారంలా తయారైంది. తాజాగా కొన్ని రోజుల పాటు ఒక పార్టీలో ఉంటే మరికొన్ని రోజులకే ఇతర పార్టీల్లోకి చేరి కండువాలు మార్చడం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా లోక్‌సభ ఎన్నికల ముంగిట చేరికల పర్వం మరింత ఊపందుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఆయా పార్టీలు సైతం ద్వితీయ శ్రేణి నాయకులపై అధికంగా దృష్టిసారించి పార్టీల్లో చేర్చుకుంటున్నాయి. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఈ చేరికలకు తెరలేపుతుండటం ఆసక్తికరంగా మారుతోంది.

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికలు ముగిసే వరకు ఏ నాయకుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి. ఇది వరకు అసెంబ్లీ ఎన్నికల ముగింటి సాగిన చేరికల పర్వం తాజాగా లోక్‌సభ సమయంలోనూ పునరావృతమవుతోంది. ఆయా ప్రధాన పార్టీలు సైతం వీటిపైనే ప్రధానంగా దృష్టిసారిస్తున్నాయి. ఎక్కువగా వివిధ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకత్వాలను తమవైపు లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నాయి. భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కలుగుతుందనే ఉద్దేశంతో కొందరు..అధికార పార్టీలో చేరితే పనులు జరుగుతాయని మరికొందరు పార్టీలు మారేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కువ మంది నాయకులు, కార్యకర్తలు అధికార పార్టీల్లో చేరేందుకు మొగ్గుచూపుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే అనేక మార్పులు చోటుచేసుకోగా.. లోక్‌సభ ఎన్నికలు జరిగే వరకు ఇవి యథాతథంగా కొనసాగనున్నట్లు తెలుస్తోంది. వివిధ పార్టీల్లోకి కీలక నాయకులను చేర్పించుకోవడం ద్వారా పార్టీ బలోపేతంతో పాటు ఆయా వర్గాల ఓట్లను సాధించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి.

చేరికలతో కాంగ్రెస్‌లో జోష్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇతర పార్టీలకు చెందిన నాయకులు హస్తం కండువా కప్పుకుంటున్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీకి నలుగురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండటం..ఇందులో పెద్దపల్లి లోక్‌సభ పరిధిలో అందరూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నప్పటికీ.. ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ఆ పార్టీకి ఒకే ఎమ్మెల్యే ఉన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆయా నియోజకవర్గాల్లో ముఖ్య నాయకుల చేరికపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే గులాబీ పార్టీకి చెందిన కొందరు కీలక నాయకులు హస్తం కండువా కప్పుకోగా.. కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఇతర ద్వితీయ శ్రేణి నాయకులు పార్టీలో చేరుతుండటం ఆసక్తికరంగా మారింది. లోక్‌సభ సీటును కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సైతం చేరికలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది.

ఓటు బ్యాంకుపై బీఆర్ఎస్ భరోసా

అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు వరకు గులాబీ పార్టీకి ఎనలేని క్రేజ్ ఉండేది. ఇతర పార్టీలకు చెందిన నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. అప్పటికే ఉన్న నాయకగణంతో పాటు చేరికలతో మరింత బలోపేతంగా కనిపించింది. కానీ ఎన్నికల్లో ప్రజాతీర్పు వ్యతిరేకంగా రావడం.. రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో పాటు ఉమ్మడి జిల్లాలోనూ రెండు సీట్లకే పరిమితం కావడంతో ఆ పార్టీ డీలా పడింది. దీంతో కీలక నాయకులతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులు అనేక మంది కాంగ్రెస్, బీజేపీలో చేరిపోతుండటం చర్చనీయంశంగా మారింది. మరోపక్క అసెంబ్లీ ఎన్నికల్లో మిగితా రెండు పార్టీల కంటే అధికంగా ఓట్లు సాధించడం.. ఇప్పటికీ క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి నాయకులు, కార్యకర్తల బలం ఉండటంతో లోక్‌సభ సీటును కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేస్తోంది.

బీజేపీలోనూ ఉత్సాహం..!

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలో నాలుగు సీట్లు గెలుచుకుంది. ఇతర పార్టీల నుంచి కమలం పార్టీలో చేరికలు అంతంత మాత్రంగానే ఉన్నా.. క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ ఉందనే నమ్మకంతో ఉంది. ముఖ్యంగా ఆ పార్టీకి నలుగురు ఎమ్మెల్యేలు ఉండటంతో రానున్న స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు వీలుగా కమలం పార్టీలోనూ చేరికలు కొనసాగుతున్నాయి. దీంతో పార్టీ బలహీనంగా ఉన్న చోట్ల ఇతర పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులను చేర్పించుకుంటోంది. ప్రస్తుతం ఆదిలాబాద్ లోక్‌సభ సిట్టింగ్ స్థానం కావడంతో మరోసారి విజయం సాధించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీలో చేరికలు ఊపందుకున్నా..లోక్‌సభకు వచ్చే సరికి అంతగా కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నవతెలంగాణ-ముధోల్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. మండలంలోని బోరిగాం, ఎడ్‌బిడ్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం పరిశీలించారు. వరి కొనుగోలు కేంద్రాలల్లోని సౌకర్యాల గురించి సంబంధిత అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎడ్‌బిడ్‌లో రైతులతో మాట్లాడారు. వచ్చిన ధాన్యం వెంటవెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. ఆయా సెంటర్ల పరిధిలో ఎంత మంది రైతులున్నారు. ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రానుంది..? అన్ని సౌకర్యాలు కల్పించారా..? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. సరైన తేమశాతం వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కేంద్రాల్లో తరుగు, తేమ శాతం పేరిట ఎలాంటి కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే పరిషారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కేంద్రాలలో సరిపడ గన్నీ బ్యాగులు తదితర వాటిని అందించాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఆయా సెంటర్ల ఇన్‌చార్జులు, మిల్లర్లు ధాన్యాన్ని తక్కువ ధరకు కొనవద్దని, ఏ చిన్న పొరపాటు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు వరి కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని దళారులు వద్ద అమ్మి మోసపోవద్దన్నారు. నిబంధనల ప్రకారం నిర్వాహకులు కొనుగోలు జరుపాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కోమల్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిసిఓ నర్సయ్య, డిఎస్ఓ నందిత, డిఎం శ్రీకళ, డిఎస్ఓ అంజిప్రసాద్, తహసీల్దార్ విఠల్, ఎఓ అజ్మీరా భాస్కర్, సద్దార్ హుస్సేన్, సిఇఓ సాయరెడ్డి, ఎసిఇఓ నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

కేజీబీవీలో న్యాయ విజ్ఞాన సదస్సు



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని జామ్ కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఆదివారం నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తులు అజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయపరమైనటువంటి సహాయం చేయడానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ పనిచేస్తుందని సూచించారు. సమాజంలో చిన్న పిల్లల పైన లైంగికంగా వేధింపులకు గురైనప్పుడు పోక్సో కేసుల్లో 20 సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల గాని వాళ్ల ఆలోచన విధానం పట్లగాని, అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమస్యకు గురైనప్పుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్ల లేని వారు జిల్లాలోని సఖీ కేంద్రంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. పలు న్యాయ సంబంధిత చట్టాలపై విద్యార్థులకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిన్సిపాల్ అన్నపూర్ణ, న్యాయవాదులు రాజలింగం, లింగుగౌడ్, రాజు, ఎస్సై చంద్రమోహన్, విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన పంచమి ఉత్సవాలు

నవతెలంగాణ-బేల

సంత్ శ్రీనానాజీ మహారాజ్ గుడి పాడ్వ పంచమి ఉత్సవ కార్యక్రమం మండలంలోని కాప్సి(బి) గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గత 5రోజుల కింద ఉగాదిన ఘట స్థాపన, అఖండ జ్యోతిని వెలిగించి, 5 రోజుల పాటు పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం ఉత్సవ ముగింపు సందర్భంగా ఉదయం నానాజీ మహారాజ్ చిత్రపటాన్ని పల్లకిలో ఉంచి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన భజన బృందాలు శోభాయాత్రలో పాల్గొన్నాయి. భక్తులు పల్లకికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. వివిధ గ్రామాల నుంచి వేలాదిగా వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిట కిటలాడింది. ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్, మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని పూజలు నిర్వహించారు. శోభాయాత్ర అనంతరం దహీ హండి కాళ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాజ్ భక్తుడు మాట్లాడుతూ 1850 సంవత్సరంలో నానాజీ మహారాజ్ కాప్సి గ్రామానికి వచ్చిన సందర్భంగా ఉగాది రోజున గుడి మహారాజ్ చేత కూర్చోబెట్టడం జరిగిందని అన్నారు. అదే స్ఫూర్తితో గత 174 సంవత్సరాలుగా ఈ పంచమి ఉత్సవ కార్యక్రమం నిరంతరంగా గ్రామస్తుల సహకారంతో కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటారని భక్తుల నమ్మకమని అన్నారు.



ప్రమాదపుటంచున వంతెన

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-బెజ్జూర్



ప్రమాదపుటంచున వంతెన ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలోని కుకుడ, బెజ్జూర్ రాధా రహదారిలోని కుకుడ వాగు వద్ద నిర్మించిన వంతెన ప్రమాదం అంచులకు చేరింది. వంతెన పైన రంధ్రం ఏర్పడడంతో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. 2019-20 సంవత్సరంలో సీఆర్ఆర్ నిధుల నుండి రూ.మూడు కోట్లతో నిర్మించిన వంతెన మూడు సంవత్సరాల్లోనే ప్రమాదం అంచునకు చేరింది. వంతెనపైన రంధ్రం పెద్దగా ఏర్పడిన దాన్ని పూడ్చుడానికి సదరు కాంట్రాక్టర్ చర్యలు తీసుకోకపోవడంతో వాహనదారులకు కష్టాలు తప్పడం లేదు. గత సంవత్సరం ఇదే వంతెనపై బీటి రోడ్డును నిర్మించారు. వంతెన నిర్మాణం పూర్తయిన ఐదు సంవత్సరాల వరకు సదరు కాంట్రాక్టర్ మరమ్మతులు చేయాల్సిన ఉంటుంది. కానీ వంతెనపై పెద్ద రంధ్రం ఏర్పడిన దాన్ని పూడ్చుడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వహిస్తున్న విషయం తెలిసి కూడా అధికారులు మౌనం పాటిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఎదైన ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి వంతెనపై ఏర్పడ్డ రంధ్రాన్ని పూడ్చాలని మండల వాసులు కోరుతున్నారు.

అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందంటే అందుకు అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రత్యేకంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటును ముందుగా సూచించడమే అందుకు కారణమని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అనుకున్నా లక్ష్యాలను సాధించాలంటే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు హక్కులు చట్టాలను అమలు చేయాలని, ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ తుందని భరోసా వ్యక్తం చేశారు. ఇందులో కాంగ్రెస్ మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్‌రెడ్డి, నలిమెల నవీన్‌రెడ్డి, కుంబోజి రాములు, నాగరాజు రంజిత్, వెంకటేష్, అడెల్లు, నాయకులు పాల్గొన్నారు.

బట్టి సవర్గాంలో...

మావల మండల కేంద్రంలోని మావల, వాఘాపూర్, బట్టి సవర్గాం, గ్రామాల్లో ఆదివారం 133వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను సాధిస్తామంటూ పంచశీలజెండా ఎగరవేసి డాక్టర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్వేష్, సాయి, గోవర్ధన్, మల్లేష్, సంతోష్, దేవన్న, నవీన్, ప్రమోద్, ప్రజలు పాల్గొన్నారు.

బోథ్ : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం బోథ్ మండల కేంద్రంతో పాటు సోనాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు కంది ప్రవీణ్ కుమార్, నాయకులు చిన్నయ్య, బత్తుల రమేష్, పసుల చంటి, నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, నరేందర్, గట్ల గంగాధర్, పాల్గొన్నారు.

ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు

- అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించిన సిబ్బంది



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగే వారోత్సవాలు ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందు జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయం ఆవరణలో లీడింగ్ ఫైర్ అధికారులు సంపత్, సతీష్ నేతృత్వంలో సిబ్బంది 1944 ఏప్రిల్ 14న ముంబై ఓడరేవులోని నౌకలో జరిగిన అగ్నిప్రమాదంలో అమరులైన అగ్నిమాపక సిబ్బంది ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు వివిధ రకాల అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి పని చేస్తున్నారన్నారు. వేసవి కాలం కావడంతో ప్రజలు అగ్ని ప్రమాదల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నెల 20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. వారం రోజుల పాటు ప్రధాన క్రీడలలో వివిధ రకాల అగ్నిమాపక నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు. అనంతరం అగ్నిమాపక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో వివిధ రకాల అగ్నిమాపక వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగేశ్వర్, విలాస్, కుమారస్వామి, మహేష్, జనార్ధన్, తులసీదాస్, రామ్ పాల్గొన్నారు.

కౌన్సిలర్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్



ఇటీవల బహ్రెయిన్ దేశంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన పట్టణంలోని సుభాష్ నగర్ వీధికి చెందిన ఉప్పు నవీన్ కుటుంబానికి 5వ వార్డు కౌన్సిలర్ పరిమి లతా సురేష్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకుడు షబ్బీర్ పాషా ఉన్నారు.

బెంగాళీ గ్రామాల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



జిల్లాలోని బెంగాళీల పునరావాస గ్రామాల్లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఉమ్మడి నజ్రూల్ నగర్ పంచాయతీ పరిధి 13 గ్రామాల్లో బెంగాళీలు స్థిరనివాసముంటున్నారు. ఈ జిల్లాలోనే జీవనం సాగిస్తున్న కాందిశీకులు పశ్చిమ బంగ్లా ఆచారసంప్రదాయాలను పాటిస్తున్నారు. బెంగాళీలకు ఆదివారం నుంచి నూతన సంవత్సరం ప్రారంభమైనందున వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం పూట శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. బెంగాళీల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలంలోని విలేజ్ నెం.12కు చెందిన బీజేపీ నాయకుడు మనోరంజన్ మండల్ ఇంట్లో ఆదివారం నిర్వహించిన రాధాకృష్ణ, నగర సంకీర్తనలకు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా బెంగాళీ సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ నాయకులు అషుతోష్ మండల్, గోవింద్మాండల్, కమల్ సర్కార్ ఉన్నారు.

మార్కండేయ ఆలయ అధ్యక్షుడిగా శ్రీకాంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని పెద్దవాగునది తీరంలో ఉన్న శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షునిగా అనుమండ్ల శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష కార్యదర్శులను ఆదివారం ఆలయ ప్రాంగణంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా అనుమండ్ల శ్రీకాంత్ ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా జంజీరాల శ్రీనివాస్ (మీసేవ)లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతు త్వరలోనే పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించి ఆలయ పునర్నిర్మాణానికి అందరి సహకారంతో కృషి చేస్తామని తెలిపారు.

నవతెలంగాణ
ఆదిలాబాద్-నిర్మల్
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై

నవతెలంగాణ-సిరికొండ



మండల కేంద్రంలో ఆదివారం చలివేంద్రాన్ని ఎస్సై నవీన్ ప్రారంభించారు. మండల కేంద్రానికి చెందిన బొడ్డు దత్తాత్రి తన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఎస్సై చేతుల మీదుగా ప్రారంభించారు. యువత ఇటువంటి సామాజిక సేవలో ముందుండాలని ఎస్సై నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు రవి, సందీప్, గజనంద్, సంజీవ్, గురుమూర్తి, అనిల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-సిరికొండ



మండలంలోని ఫకీర్ నాయక్ తండ గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ జాదవ్ లచ్చిరాంతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై, రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని భావించి, పార్టీలో చేరామని మాజీ సర్పంచ్ జాదవ్ లచ్చిరాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, తార సింగ్, బాలాజీ, దామ, మధన్, మంగు, రెడ్డి, రాందాస్ పాల్గొన్నారు.

లౌకిక భారత రాజ్యాంగ రక్షణే అంబేద్కర్‌కు ఘననివాళి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

లౌకిక భారత రాజ్యాంగ రక్షణే బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘనమైన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను స్థానిక బస్టాండ్ ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాద పాలకుల నుంచి లౌకిక భారత రాజ్యాంగం ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి నుంచి రాజ్యాంగాన్ని రక్షించు కోవడమే దేశప్రజల ముందున్న తక్షణ కర్తవ్యమన్నారు. రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ బీజేపీ ఎంపీలు బాహాటంగానే ప్రకటిస్తున్నారని అన్నారు. 400 సీట్లు ఇవ్వమంటుంది అందుకే అన్న సంగతి ప్రజాస్వామిక వాదులు గుర్తించాలని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి నిలయమైన మన దేశం కుల, మతాల కొట్లాలతో మునిగి తేలుతున్నదని అన్నారు. వార్తలు రాసిన వారు మేధావులు జైళ్లల్లో మగ్గుతున్నారు. అప్రకటిత ఎమర్జెన్సీ దేశంలో అమలు అవుతున్నదని అన్నారు. ప్రతిపక్షాలను ఎన్నికల్లో పాల్గొన కుండా సీబీఐ, ఈడీలను ఉసిగొల్పుతుందని అన్నారు. అవినీతి పరులు బీజేపీలో చేరితే వాళ్ల పునీతులు అవుతున్నారు. ఎలాంటి కేసులు లేకుండా బయట దర్జాగా తిరుగుతున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి, భారత రాజ్యాంగాన్ని రక్షించాలని, అప్పుడే అంబేద్కర్‌కు ఘనమైన నివాళి అర్పించిన వారమౌతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.మంజుల, సీఐటీయూ నాయకులు అగ్గిమల్ల స్వామి, ఎస్.నవీన్ కుమార్, పండుగ పొచ్చన్న పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో...

అంబేద్కర్ స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకు పోరాడుదామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక విప్లవకారుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకు కార్మిక లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం 2014 అధికారంలోకి వచ్చిన నుంచి కార్మిక హక్కులపై దాడి చేసి భారత కార్మిక వర్గం అనేక త్యాగాల పోరాటాల ద్వారా సాధించిన, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను దూరం చేస్తూ 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. 12గంటల పనిని పెంచి వేతన బానిసత్వంలోకి నెడుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేష్, ఎస్ నవీన్ కుమార్, అగ్గిమల్ల స్వామి, నాయకులు పండుగ పొచ్చన్న, మంజుల, కృపాకర్, చంపత్, స్వామి, ఆశన్న, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో...

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం కుమురంభీం భవనంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గౌరాల సుభాష్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషి వల్లనే దేశంలో స్వేచ్ఛ, హక్కులు సామాన్య ప్రజలకు కల్పించబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కన్వీనర్ దుర్గం కళావతి పాల్గొన్నారు.

బొక్కల్‌గూడలో అన్నదాన కార్యక్రమం

ఆదిలాబాద్ పట్టణంలోని బొక్కల్‌గూడ ఎస్సీ కాలనీలో డా.బీఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో కాలనీవాసులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ కాలనీ అంబేద్కర్ సంఘం నాయకులు పసుల సంతోష్, రొడ్డ సాగర్, రొడ్డ చిన్నయ్య, ఏ.రాజలింగు, ఆర్.మురళి, పసుల అశోక్, పసుల సత్యనారాయణ, కె.స్వామి పాల్గొన్నారు.

నేరడిగొండ : మండల కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో పాటు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ఆడే గజేందర్ పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, పీఏసీ చైర్మెన్ రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, మాదిగ సంఘం గౌరవాధ్యక్షులు గాజుల రాజ నర్సయ్య, అధ్యక్షులు గాజుల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు సతీష్, గాజుల గంగయ్య, మాల సంఘం నాయకులు అడెల్లు, చందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిరికొండ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసినటువంటి సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటన్న, చందు, రాజు, మల్లారెడ్డి, లతీఫ్, నర్సయ్య శ్రీనివాస్, గురుమూర్తి, దత్తు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఊరురా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. పొట్టపెల్లి(కే) గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను అట్టహసంగా నిర్వహించారు. డీజేల దగ్గర యువత చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. గ్రామంలోని వీదుల గుండా యువకులు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ ఆశయాలు, ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు.

కుభీర్ : మండల కేంద్రంతో పాటు, పల్సి, సోనారి, పార్డి(బి), పార్డి(కె), అంతర్ని గ్రామాల్లో ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోయిడి విఠల్, విజయ్ కుమార్, పెంటజీ, అనిల్, సాయినాథ్, బషీర్, కొట్టే హనుమల్లు ఆయా గ్రామాల నాయకులు, కుల సంఘాల అధ్యక్షులు ఉన్నారు.

సారంగాపూర్ : డా.బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సమసమాజ నిర్మాణానికి రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు విలాస్, నాయకులు వడ్డే రాజేందర్, రాంశంకర్ రెడ్డి, చంద్ర ప్రకాష్‌గౌడ్, రాంరెడ్డి, వీరయ్య, వెంకటేష్, మహేష్‌రెడ్డి, తిరుమల చారి, మాలింగం, రాము, శేఖర్, డా.శివరాం, రాము, బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య, నాయకులు నారాయణరెడ్డి, రాజు, సత్య పాల్ రెడ్డి, ముత్యంరెడ్డి, విలాస్ రావ్, పోతన్న, భూమాన్న, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాధవ్ రావు, నాయకులు రాజ్ మహమ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి, భూమేష్, సాయన్న, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నార్నూర్ : భారత రాజ్యాంగ నిర్మాత, మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని, ఏజన్సీ షెడ్యూల్ కులాల సమితి జిల్లా నాయకులు మోటేరావ్ అనిల్, మోరే కిషన్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా గాదిగూడ మండలంలోని మెడిగూడ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని ఖంపూర్, భీంపూర్, కొత్తపెల్లి(హెచ్), తాడిహత్నూర్, తదితర గ్రామాల్లో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దళిత సాధన సమితి జిల్లా నాయకులు జాదవ్ శేఖర్, ఆయా సంఘాల నాయకులు సంజీవ్, ఎంపీటీసీ పరమేశ్వర్, దేవ్‌రావ్ లోఖండే, దుర్గే కాంతారావ్, బ్రిజులాల్, నవీన్ కుమార్, జి.సంజీవ్, బలరాం, సురేష్, కే.విజయ్, ఏం బాలాజీ, సిద్దార్థ్, యశ్వంత్, ఉత్తం, అమృత్, సుద్దాం, కేర్బా, గంగాధర్, రాము, మారుతి, తాతెరావ్ ఉన్నారు.

ఉట్నూర్ : అంబేద్కర్ అడుగుజాడల్లో ముందుకు సాగాలని మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఐబీ వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ నేటి యువత సమాజ సేవలో ముందుండాలని అన్నారు. అందరూ కలిసిమెలిసి ఉండాలని రాసిన రాజ్యాంగంలో ప్రతి ఒక్క కులాలకు జీవించే హక్కు ఉందని, అలాగే జ్యోతిబా పూలేను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఎందుకంటే చదువు ఇచ్చిందే పూలే దంపతులు గుర్తు చేశారు. తెలంగాణ గడ్డ అంటే పోరాడే అడ్డా అన్ని అన్నారు. అందరు చైతన్యం వైపు ఆలోచించాలని అన్నారు. అంబేద్కర్, సేవాలాల్, కుమురంభీం చేసిన చైతన్యాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్రను మన పిల్లలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మెన్ జనార్ధన్ రాథోడ్, ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు రమేష్, నాయకులు పాల్గొన్నారు.

ఐటీడీఏ కార్యాలయంలో...

సమసమాజ నిర్మాణానికి డా.బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని ఐటీడీఏ ఈఈ రాథోడ్ భీంరావు, ఏఓ రాంబాబు అన్నారు. ఆదివారం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాంజ్యాంగ నిర్మాత, న్యాయవాది, సంఘసంస్కర్త అని, సమసమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాథోడ్ భీంరావు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కడెం : మండల కేంద్రంతో పాటు మండలంలోని లింగాపూర్, నచ్చన్‌ఎల్లాపూర్, కొత్తమద్దిపడగా, కన్నాపూర్ గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు విద్య వైద్యం, ఓటు హక్కు ప్రతి పౌరునికి అందుతున్నాయని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని, వారి ఆశయ సాధన కోసం అందరం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడెం మండల ఎంపీపీ అంటోనీ అలెగ్జాండర్, వైస్ ఎంపీపీ కట్ట శ్యాంసుందర్, అంబేద్కర్ సంఘ భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ సునారికారి రాజేష్, కోకన్వీనర్ బొడ్డు గంగన్న, దుర్గం లింగన్న, జడ ఇందూరు నేత, ఆర్ల రమేష్, పసుల రాజలింగం, భూక్యా రమేష్, చిట్యాల చిన్నయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రొద్దుటూరి సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు గొల్ల వెంకటేష్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడిగెల భూషణ్, తాళ్లపెల్లి రమేష్, ఉదయ్ కుమార్, గంధం మహేందర్, బండారి వెంకటేష్, జడ రాజేశ్వర్, గంధం ప్రవీణ్, దాడి కమలాకర్ పాల్గొన్నారు.

తాంసి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాలతో పాటు మండలాల్లోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. గోట్కూర్ గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా పంచశీల జెండాను ఎగురవేసి ఆయా గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ కుల సంఘ నాయకులు పాల్గొని, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కృష్ణ, అశోక్, సదానందం, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు రఘు, దేవిదాస్, మహేష్, సృజన్, వివిధ కుల సంఘం సభ్యులు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ టౌన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లేష్, నాయకులు



ఆదిలాబాద్ టౌన్ : సీఐటీయూ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేస్తున్న నాయకులు



ఉట్నూర్ : ఐటీడీఏ కార్యాలయంలో నివాళ్లు అర్పిస్తున్న ఉద్యోగులు



ఆదిలాబాద్ టౌన్ : బోక్కల్‌గూడ ఎస్సీ కాలనీలో నివాళ్లు అ ర్పిస్తున్న కాలనీవాసులు



తాంసి



కుభీర్



నేరడిగొండ



సిరికొండ



లక్ష్మణచాంద



సారంగాపూర్



నార్నూర్



నార్నూర్



కడెం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

అంబేద్కర్ పట్టుదల మార్గ నిర్దేశనం కావాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్



బీఆర్ అంబేద్కర్ పట్టుదల భావితరాలకు మార్గనిర్దేశనం కావాలని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని డీఆర్‌సీలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్‌లో అంబేద్కర్ 133వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ అశోక్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజలకు ఒక వరమన్నారు. విద్యార్థులు విద్య ద్వారానే విషపూరిత సమాజాన్ని రూపుమాపగలరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బసంతిమాత ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మండలంలోని నజ్రూల్ నగర్ విలేజ్‌నం 3లో బసంతిమాత ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. బసంతిమాత విగ్రహన్ని ఆదివారం సూర్యోదయానికి ముందే వేదబ్రహ్మణల మంత్రోచ్చరణల మధ్య ప్రతిష్టించారు. బెంగాళీల నూతన సంవత్సరం ఆదివారంతో ప్రారంభమైనందున ఈ ఏడాది పొడగున సుఖసంతోషాలతో కుటుంబాలు వెలుగుగొందాలని బసంతి మాతను భక్తులు మొక్కుకున్నారు. ఉమ్మడి నజ్రూల్ నగర్ పంచాయతీల్లోని 13 గ్రామాల్లో కేవలం విలేజ్‌నం.3లో మాత్రమే ఏటా బసంతిమాత ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రాత్రివేళల్లోనే అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహించనున్నందున నిర్వాహకులు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో వివిధ దుకాణాలు వెలిశాయి. రాత్రివేళల్లోనే జాతరను తలపించే విధంగా ఉత్సవాలు జరుగనున్నందున భక్తుల వినోదానికి వివిధ ప్రాంతాల నుంచి బెంగాళీ కళాకారుల బృందాలు ఇక్కడికి చేరుకున్నాయి. భక్తులు అసౌకర్యానికి గురిరాకుండా ఉండేందుకు ఉత్సవాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మహేష్ మండల్, ప్రసంజిత్ దాసు అక్కడే మకాల చేసి ఏర్పాట్లను చక్కదిద్దుతున్నారు. ఐదు రోజుల పాటు రాత్రివేళల్లోనే బసంతిమాత ఉత్సవాల నేపథ్యంలో రూరల్ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్టు ఈజ్‌గాం ఎస్సై రామణ కుమార్ తెలిపారు.

జార్జిరెడ్డి చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

- పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జార్జి రెడ్డి చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, ఆయన స్ఫూర్తితో నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహాల్లో జార్జి రెడ్డి 52వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం భారత లౌకిక వ్యవస్థ, దేశ ప్రజల ఐక్యతకు కుల మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. నాడు జార్జిరెడ్డిని ఏ మతోన్మాదం, హత్య గావించిందో నేడు అదే మతోన్మాదం కేంద్రంలో అధికారం చలాయిస్తూ ప్రజల మధ్య కులమత విభజన రేఖలు గీస్తుందన్నారు. నూతన జాతీయ విద్య విధానం పేరుతో విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరిస్తుందన్నారు. దేశ ప్రజల మౌలిక సమస్యలను గాలికొదిలి అయోధ్య రామమందిరం పేరున పబ్బం గడుపుతున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్‌మెంట్, మెనూ విడుదల చేయాలని, హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలన్నారు. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో చదువు కుంటున్న విద్యార్థులకు వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. జార్జిరెడ్డి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని కోరారు. జార్జిరెడ్డి స్ఫూర్తితో మతోన్మాదాన్ని పెంచి పోషించే బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రత్నం రోజా, జిల్లా నాయకులు హరిశ్చంద్ర ప్రసాద్, ప్రశాంత్, ప్రజ్ఞరాని, అశ్విని, నైనా, హాస్టల్ విద్యార్థులు ప్రేరణ, నగిని, పల్లవి, సంజన, సృష్టి, సంధ్యారాణి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-రెబ్బెన

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా సోమవారం సరఫరాలలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా గంగాపూర్, తుంగెడ, పాసిగం, లక్ష్మీపూర్, మాదవాయిగూడ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించగలరని కోరారు.

గొర్రెల పంపిణీ ఎప్పుడు..?

- రెండో విడత పంపిణీ పై నీలి నీడలు
- డబ్బులు తిరిగి ఇచ్చేయాలని లబ్ధిదారుల డిమాండ్
- అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి

గొల్లకుర్మల ఆర్థికాభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీనిపై నీలినీడలు అలుముకున్నాయి. గొర్రెల కోసం డీడీలు తీసిన లబ్ధిదారులు ఏండ్ల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. తొలి విడత పంపిణీ చేసిన అధికార యంత్రాంగం.. రెండో విడత పంపిణీపై మాత్రం స్పష్టతనివ్వడం లేదు. ఇప్పటికే కాలయాపన కావస్తుండటంతో లబ్ధిదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో పాత ప్రభుత్వం పడిపోవడం.. కొత్త సర్కారు కొలువు దీరడంతో ఈ పథకం అమలవుతుందా లేదా అనేది అనుమానంగా మారింది. తాజాగా కాంగ్రెస్ సర్కారు ఈ పథకంలో ఏమైనా మార్పులు చేసి కొనసాగిస్తుందా.. లేదంటే రైతులు చెల్లించిన డబ్బులు తిరిగి ఇచ్చేస్తుందా అనేది తేలడం లేదు. మరోపక్క గొర్రెల కోసం ఇతరుల వద్ద నుంచి అప్పు తీసుకొచ్చి చెల్లించిన డీడీలను తిరిగి ఇచ్చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

నవతెలంగాణ- ఆసిఫాబాద్

యాదవుల ఆర్థిక పరిపుష్టి కోసం 2018లో అప్పటి ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే మొదటి విడత కొంతమందిని ఎంపిక చేసిన అప్పటి ప్రభుత్వం రెండో విడత పాలనలో పంపిణీ చేసింది. రెండో విడత గొర్రెల పంపిణీకి 2023 ఏప్రిల్ మార్గదర్శకాలు విడుదల చేసి మొదటి విడతలో మిగిలిన లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి నిర్ణయించింది. కానీ రెండో విడతపై మాత్రం ఇంకా తేల్చడం లేదు.

గొర్రెల పంపిణీ ఉన్నట్లా? లేనట్లా?

రెండో విడతలో జిల్లాలో 1513 యూనిట్లు పంపిణీ కోసం గుర్తించగా వారిలో డీడీలు చెల్లించిన 562 మందికి గాను 230 మందికి మాత్రమే ఇప్పటివరకు గొర్రెల పంపిణీ చేశారు. మిగితా వారికి మొండిచేయి చూపించారు. వీరి నుంచి డీడీలు తీసుకున్నప్పటికీ పంపిణీలో మాత్రం తీవ్ర జాప్యం చేసింది. ఇదే సమయంలో ప్రభుత్వం మారడంతో రానున్న రోజుల్లో గొర్రెల పంపిణీ ఉంటుందా లేదా అనేది అనుమానంగా మారుతోంది.

రెండో విడత పంపిణీపై నీలి నీడలు

2023 జూన్ నెలలో రెండో విడత పంపిణీ అప్పటి ప్రభుత్వం సిద్ధమైంది. అయితే లబ్ధిదారుల నుండి డీడీలు కట్టించుకున్నం వేగంగా గొర్రెల పంపిణీ మాత్రం చేయలేకపోయింది. ఇదే సమయంలో ప్రభుత్వ మార్పు జరగడం గొర్రెల పంపిణీ ఆలస్యం కావడంతో లబ్ధిదారులు తాము కట్టిన డీడీ మొత్తాలను వాపస్ ఇవ్వమనడంతో రెండో విడత పంపిణీ పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఇప్పటికే లబ్ధిదారులు రెండుసార్లు జిల్లా కలెక్టర్ ను కలిసి తాము కట్టిన మొత్తాలను ఇవ్వాలని కోరడం ప్రాధాన్యం సంతరించుకుంది.

అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి



యాదవుల ఆర్థిక పరిపుష్టి కోసం తీసుకువచ్చిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగినట్లు నూతన ప్రభుత్వం గుర్తించింది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోగా పెద్ద ఎత్తున విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో రెండో విడత గొర్రెల పంపిణీపై ప్రభుత్వం దృష్టి సారించలేదని తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

సబ్సిడీ గొర్రెల కోసం ఎదురుచూస్తున్నాను

దేనవేని వెంకటేష్, గుండి



జిల్లాలో మొదటి విడత గొర్రెల పంపిణీ చేసిన గత ప్రభుత్వం రెండో విడత పంపిణీ చేయలేదు. దీనితో డీడీ కట్టి సబ్సిడీ గొర్రెల కోసం ఎదురు చూస్తున్నాం. ఆర్థికంగా ఇబ్బంది అయినప్పటికీ డీడీ కోసం రూ.43,700 వేరే చోట అప్పు తీసుకొని చెల్లించాను. వెంటనే గొర్రెలు అందించాలి.

డీడీ కట్టి 6 నెలలు గడుస్తోంది

చిన్నబోయిన మల్లేష్, గుండి



గొర్రెల కోసం ఆరు నెలల క్రితం డీడీ మొత్తాన్ని చెల్లించాను. ఇప్పటివరకు గొర్రెలు రాలేదు. ఇదే విషయం రెండుసార్లు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం కూడా అందించాము. అయినప్పటికీ పరిష్కారం లభించడం లేదు. వెంటనే గొర్రెల పంపిణీ పై నూతన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. ఒకవేళ సబ్సిడీ గొర్రెలు అందించని పక్షంలో చెల్లించిన మొత్తాలు తిరిగి ఇవ్వాలి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం

సురేష్ కుమార్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి



జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీ ఆలస్యం, లబ్ధిదారులు డబ్బులు తిరిగి ఇవ్వమని చేస్తున్న విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఎన్నికల తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయం

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే
- ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాజ్యాంగ నిర్మాత, దళిత వర్గాల ఆశాజ్యోతి డా. బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 133వ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, డిఆర్ఓ లోకేశ్వరరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఏ మతానికి జాతికి చెందిన వ్యక్తి కాదని, సమాజ హితం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆర్థిక వేత్తగా, న్యాయవాదిగా, గొప్ప సంఘ సంస్కర్తగానే గాక ఆర్థికంగా స్వయం ప్రతిపత్తికు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారని, అంటరానితనం నేరంగా పరిగణించినట్లు తెలిపారు. విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని, పిల్లలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదని, విద్య ఇవ్వాలని చాటి చెప్పాలని తెలిపారు. అంబేద్కర్ దళితులకు అందించిన రిజర్వేషన్ల ప్రక్రియ దళిత వర్గాల ప్రజలను ఉన్నత స్థానంలో నిలిచిందన్నారు. మన దేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర, లౌకిక రాజ్యంగా వర్ధిల్లడం ఆ మహనీయుని కషి అని అన్నారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద వివిధ సంఘాల నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, అంబేద్కర్ సంఘం నాయకుడు అశోక్ మహల్కార్ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ : జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



ఆసిఫాబాద్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మీ

జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద విగ్రహానికి ఎమ్మెల్యే కోవలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి దిశ నిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల కోసం ముందుకు సాగుతూ ఆయన చూపిన బాటలు ప్రతి ఒక్కరు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాం నాయక్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, జిల్లా నాయకులు ఆసిఫ్, మంగ, చరణ్, మల్లేష్, శ్యామ్ పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో

ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ మల్లికార్జున్, సింగల్ విండో చైర్మన్ అలీబీన్ అహ్మద్, వైస్ ఎంపీపీ సుంకరి మంగా పెంటయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు మల్లేష్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, జిల్లా రైతు అధ్యక్షుడు మారుతి, మాలీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో

కేవీపీఎస్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వాంకిడి మండలం కిరిడీ గ్రామంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దినకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ నాయకులు పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో

టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని బూరుగుడ గ్రామంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మెన ధర్మయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, గ్రామస్తులు వైరాగడే తుకారం, వైరాగడే ఆనంద్ రావు, మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరి లక్ష్మణ్, ఉప్పరి మనోహర్, వైరాగడే కారు, భీమ్‌రావ్, బొమ్మెన నరేష్, బొమ్మెన సంతోష్ పాల్గొన్నారు.

కెరమెరి : ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన విశ్వమానవుడు, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 131 జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ సుధాకర్, తహసీల్దార్ కార్యాలయం, అంబేద్కర్ మెమోరియల్



రెబ్బెన

కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జీవితాన్ని త్యాగం చేశారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం, ఆర్ఐ సీహెచ్ వివేక్, హన్మంత్ రావు పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : నాటి సమాజంలో అణచివేయబడిన నిమ్నజాతి వర్గాల పక్షాన నిలబడి ఉన్నత వర్గాలతో సమానంగా జీవించాలని పోరాటం చేసిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దేవదాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ భవనంలో జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పంచశీల జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప మేధావి అని, ఆయన రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వసంత్, తులసిరామ్, విక్రమ్, నాగరాడే రాజు, జయంత్, శివరాం, ముడి శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు లలిత పాల్గొన్నారు.

కౌటాల : అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కుమురం భీం చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని దేశ రాజకీయం ముందుకు వేళ్తుందన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్పీస్ కార్యాలయంలో ఉపాధ్యాయులు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

రెబ్బెన : మండల కేంద్రంలో దళిత సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో దిశ దశ నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అంటూ దళిత నేతలు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కమిటీ సభ్యులు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి, పంచశీల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు పెరుగు శంకర్, ఎంపీపీ జుమీడి సౌందర్య, జడ్పీటీసీ సభ్యులు వేముర్ల సంతోష్, ప్యాక్స్ చైర్మన్ కర్నాతం సంజీవ్, కో అప్షన్ జాహీరోద్దీన్, ఎంపీటీసీ పెసరి మధునయ్య, సీనియర్ నాయకులు మోడెం సుదర్శన్ గౌడ్, వైస్ చైర్మన్ రంగు మహేష్ గౌడ్, దళిత నాయకులు దుర్గం దేవాజి, దుర్గం రాజేష్, రత్నం సుందర్ రావు, సొల్లు లక్ష్మీ, రాంటెంకి వెంకటేష్, దుర్గం భార్గవ్ రాజ్, డి.అన్నాజీ, పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో..

మండలం రాంపూర్ గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం, జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి శ్రావణి, జిల్లా కమిటి సభ్యుడు చాపిడి శివ, మండల ఉపాధ్యక్షులు క్రిష్ణ, నాయకులు రవితేజ పాల్గొన్నారు.



కెరమెరి



కౌటాల



సిర్పూర్(టి)



ఆసిఫాబాద్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడి నియామకం

నవతెలంగాణ-జన్నారం



మంచిర్యాల జిల్లా ఫార్మసిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కొమరవెల్లి గౌతమ్‌ను నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మంచిర్యాల జిల్లా ఫార్మసిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గౌతమ్ కుమార్ మాట్లాడుతూ రిజిస్టర్ ఫార్మసిస్టుల సంక్షేమానికి వారి ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కృషి చేస్తానన్నారు. ఫార్మసి చట్టాలు అమలుకు రిజిస్టర్ ఫార్మసిస్టుల హక్కులు వారి ప్రజారోగ్య రక్షణకు తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనను ఫార్మసిస్టు సంక్షేమ సంఘానికి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ధర్మారంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని ధర్మారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నారపాక చంద్రయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అతని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం చంద్రశేఖర్, నేరేళ్ల లక్ష్మణ్, దావుల గంగారెడ్డి, నేరెళ్ల కొండయ్య నేరెళ్ల లింగయ్య, ఊపారపు భూమేష్ నేరెళ్ల మారుతి పాల్గొన్నారు.

మహనీయుడు డా.బీఆర్ అంబేద్కర్

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా జయంతి వేడుకలు

నవతెలంగాణ-నస్పూర్

ప్రపంచంలోనే అత్యున్నత ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు రావడానికి కారణమైన భారత రాజ్యాంగాన్ని రచించిన డా.బీఆర్ అంబేద్కర్ మహనీయుడని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులముల కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్‌లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యున్నత విద్యను అభ్యసించి రాజ్యాంగాన్ని రూపొందించారని, ఈ రాజ్యాంగం ద్వారా దేశంలోని బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వం హక్కులు కల్పించి వారు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి, అభివద్ధికి బాటలు వేశారని అన్నారు. నేడు దేశంలో మనం అనుభవిస్తున్న ప్రతి హక్కు రాజ్యాంగం ద్వారా మనకు కల్పించడం జరిగిందని, ఇలాంటి అత్యున్నత విలువలు కలిగిన రాజ్యాంగాన్ని మనకు అందించిన అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయులు ఆచరించి చూపిన మార్గాలను అనుసరిస్తూ ప్రతి ఒక్కరు దేశాభివద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.చిన్నయ్య, జిల్లా వయోజన విద్య అధికారి పురుషోత్తం నాయక్ పాల్గొన్నారు.

మాల సంఘం ఆధ్వర్యంలో..

అంబేద్కర్ జయంతి వేడుకలను ఆ సంఘం అధ్యక్షుడు గోసిక మనోజ్ నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సీసీసీ కార్నర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సీసీసీ కార్నర్ నుంచి వరకు మహిళలు కోలాటాలతో అలరించారు. అదేవిధంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వేణు, మాల సంఘం నాయకులు తలారి రాజు, గరిసే రామస్వామి, బత్తుల వెంకటస్వామి, సురిమిల్ల కార్తీక్, గుమ్మడి శ్రీనివాస్ పాల్గొన్నారు. అదేవిదంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పూలమాలవేసి నివాళు అర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చిట్యాల సతీష్, జీఎం కార్యాలయంలో డీజీఎం అరవిందరెడ్డి ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్ ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు గరిసే రామస్వామి, మాది హక్కుల దండోరా ఆధ్వర్యంలో రేగుంట సునీల్ కుమార్, సీపీఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ఆర్అండ్ఆర్ కాలనీలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కురి సుబ్బయ్య, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు.



నస్పూర్ : మంచిర్యాల ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ సంతోష్

మందమర్రి : అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మందమర్రిలో పంచశీల జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావ్ హాజరయ్యారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆర్థికవేత్త తత్వవేత్త న్యాయశాఖ మంత్రి అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి జీడి సారంగం, మండల అధ్యక్షుడు ఆసంపల్లి శివకుమార్, పట్టణ కన్వినర్ చిలుముల రాజకుమార్, మండల గౌరవ అధ్యక్షులు రాచర్ల సరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆశంపెల్లి అఖిల్, సీనియర్ నాయకులు నందిపాటి రవి, సధి, రాయలింగు పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో

సింగరేణి ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సింగరేణి గ్రీన్ పార్క్‌లో నిర్వహించిన అంబేద్కర్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్ హాజరై సింగరేణి ఎస్సి, ఎస్టీ నాయకులు ఉద్యోగులతో కలిసి జెండా ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం సీఈఆర్ క్లబ్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి సభను ప్రారంభించారు.

లక్షెట్టిపేట : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వల్లే పేద వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అంబేద్కర్ సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ చిప్పకుర్తి నారాయణ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం లక్షెటిపేట మండలంలోని రంగపేటలో అంబేద్కర్ వారసుల కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అంబేద్కర్ సంఘం మండల నాయకులు తోటపల్లి మహేందర్ పాల్గొన్నారు.



జన్నారం : అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సీటిమల్ల భరత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

వేమనపల్లి : మండల కేంద్రంతో పాటు నీల్వాయి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారత రత్న డా. బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ, నీల్వాయి మాజీ సర్పంచ్ గాలి మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, పూర్ణ చంద్ర రెడ్డి, చెన్నూరి పురుషోత్తం పాల్గొన్నారు.

దండేపల్లి : బాబా సాహెబ్ డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఆయా పార్టీలు, కులసంఘాలు, కార్మిక సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాలులు అర్పించారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి సభకు ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ హాజరయ్యారు.

జన్నారం : మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటీమల భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి, పాత పెట్రోల్ పంపు మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బస్టాండ్ వరకు డీజే సప్పులతో, ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ మాజీ జడ్పీటీసీ పంకజ మండల మాజీ ఉపాధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్, సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్, జాడి సుధాకర్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల రాజకీయ నాయకుటు, పలు కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆశయ సాధనకు కృషి చేయాలని కొనియాడారు. అదేవిదంగా బీజేపీ పట్టణ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోనె శ్యాంసుందర్‌రావు, ఆరు ముళ్ళ పోశం. పట్టణ ఎన్నికల ఇన్‌చార్జి రెడ్డిమ్యోహన్ పాల్గొన్నారు.

జైపూర్ : భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీణ వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జన్మదిన వేడుకలు ఆదివారం మండల పరిధిలో పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. కులాలు, మతాలు పక్కన పెట్టి రాజకీయాలకు అతీతంగానాయకులు, గ్రామస్థులంతా ఏకమై ఊరూరా ఆంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. మండల కేంద్రంలో గల ఆంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో నిర్వహించిన ఆంబేద్కర్ జయంతి వేడుకల్లో స్థానిక మ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంబేద్కర్ సంఘం కోకన్వీనర్ ఇరిగిరాల మల్లేష్ ఆధ్వర్యంలో ఆంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.

జైపూర్ ఎస్టీపీపీలో..

అపర మేధావి అయిన డాక్టర్ బాబా సాహెబ్ ఆంబేద్కర్ సమాజాన్ని మేలుకొల్పిన విశ్వ వైతాలికుడని జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఎగ్జిగ్యూటీ డైరెక్టర్ బసివి రెడ్డి అన్నారు. బీఆర్ ఆంబేద్కర్ 133వ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం ప్లాంట్ అధికారులు, ఉద్యోగులతో కలిసి పవర్‌ప్లాంట్ నుండి పెగడపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పెగడపల్లి గ్రామంలో గల ఆంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అధికారులతో కలిసి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సంధర్భంగా పవర్‌ప్లాంట్ ఆడిటోరియంలో పతాకావిష్కరణ, జ్యోతి ప్రజలన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైన్ సింగ్, ఏజీఎం ప్రసాద్, ఏజీఎం సుధాకర్, ఏజీఎం రమణ, డీజీఎం మదన్మోహన్, ఎస్టీ ఎంప్లాయిస్ అధ్యక్షులు పంతులా నాయక్, ఎస్సీ లైసెనింగ్ ఆఫీసర్ వెంకటయ్య, ఎస్టీ లైజనింగ్ ఆఫీసర్ భీమా, సీఎంఓఏఐ సంతోష్ కుమార్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, పర్సనల్ మేనేజర్ రామశాస్త్రీ, పవర్‌మేక్ కంపెనీ అధికారులు అఖిల్ కపూర్ పాల్గొన్నారు.



జైపూర్ ఎస్టీపీపీ నుంచి బైక్ ర్యాలీ



మందమర్రి సింగరేణిలో..



దండేపల్లిలో..



జైపూర్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న జైపూర్ ఎస్టీపీపీ ఈడీ బసివి రెడ్డి



వేమనపల్లిలో..



లక్షెట్టిపేటలో..



మందమర్రిలో..

ప్రభుత్వ సహకారంతో కొత్త గనుల ఏర్పాటుకు కృషి



నవతెలంగాణ-నస్పూర్

ప్రభుత్వ సహకారంతో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కొత్తగనుల ఏర్పాటుకు కృషి చేస్తామని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డ్ సభ్యుడు, స్టేట్ మినిమం వేజెస్ కార్పొరేషన్ చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. ఆదివారం నస్పూర్, శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో ఎన్నడూ లేని విధంగా 70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిందని, దాదాపు రూ.4 వేల కోట్లు లాభం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన సహకారంతోనే సాధ్యపడిందన్నారు. రానున్న రోజుల్లో కొత్త గనులను ఏర్పాటు చేసి 100 మి. టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యమని తెలిపారు. ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను, రూ.20 కోట్లతో గ్రావిటీ ఫిల్టర్లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీరు అందిస్తున్నామన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న జైపూర్ పవర్ ప్లాంట్ లో మరో 800 మెగావాట్ల విద్యుత్ను ఉత్పత్తి చేస్తామన్నారు. తొందర్లోనే కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల పెంపుకు కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు, ఐఎన్టీయూసీ నాయకులు కళావేని శ్యామ్, గరిగె స్వామి, భీమ్ రావు, భీమ్ రవి పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-వేమనపల్లి

అబద్ధాలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. రానున్న పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నా హక సమావేశంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గడిచిన ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులను నిరాశ, నిస్పృహకు గురి చేశాయన్నారు. కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందే అవసరం లేదని, బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని ఇలాంటి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తెలంగాణ తెచ్చిందని, ఎన్నికల ఫలితాలు ప్రజలను నిర్ణయించినవి మనం వాటిని స్వాగతించాలన్నారు. తెలంగాణ రాకముందు ఎలాంటి పరిస్థితి ఉన్నది. కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో సంక్షేమం, అభివద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో జరగనంతగా చేసింది ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ రాకముందు 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పాలకుల పాలనలో ప్రజల ఇబ్బందులు పడ్డారన్నారు. సాగునీళ్ల ఉచిత కరెంటు ఆనాటి ముఖ్య మంత్రులు తలుచుకుంటే ఇవ్వలేరా కానీ ఎందుకు ఇవ్వలేదు కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎందుకు సాధ్యమైందో ప్రజలు గమనించాలన్నారు. గోదావరి నీళ్ల సముద్రంలో కలుస్తున్న చూస్తూ ఉన్నారు తప్ప. వాటిని ఒడిసిపట్టి వ్యవసాయానికి సాగు నీళ్ల ఇచ్చి సస్యశ్యామలం చేయాలని ఆనాటి కాంగ్రెస్ నాయకులకు సోయీ ఎందుకు లేదని ప్రశ్నించారు. ఎకరానికి రూ. 15000 రైతుబంధు, రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. రైతుబంధు కోసం కేసీఆర్ వేస్తామన్న రూ.7,500 కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టుల బిల్లులు చెల్లించిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కి ఇవ్వని వాటిని కూడా ఇచ్చిన అని చెప్పుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్ రావు, ఎంపీపీ కోలి స్వర్ణలత, సహకార సంఘం చైర్మన్ కుబిడే వెంకటేశం, మాజీ సర్పంచులు కుబిడే మధుకర్, కొండగొర్ల బాపు, రుద్రభట్ల లక్ష్మి నారాయణ, తలండి భీమయ్య, నాయకులు పురాణం లక్ష్మీకాంత్, కుర్రు వెంకటేశం, బోర్కుటి సంతోష్, దుర్గం సక్కుబాయి పాల్గొన్నారు.





ఎన్నికల నిర్వాహణకు సహకరించాలి

- భీమారం ఎస్సై రాములు

నవతెలంగాణ-జైపూర్

మండల పరిధిలో ఎన్నికల నిర్వాహణకు గ్రామీణులు సహకరించాలని స్థానిక ఎస్సై రాములు అన్నారు. ఆదివారం కొత్తపల్లి గ్రామస్థులతో సమావేశమైన ఆయన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. అదేవిధంగా సైబర్ క్రైం 1930, డైల్ 100, సోషల్ మీడియా ఫ్రాడ్స్, ఆన్‌లైన్ ఫ్రాడ్స్ గురించి గ్రామస్థులకు, యువకులకు అవగాహణ కల్పించారు. ఆరెపల్లి మీదుగా మద్దికల్ కొత్తపల్లి వరకు సిబ్బందితో పాటు తరలివెల్లిన ఆయన ఏరియా రహదారులను పరిశీలించారు. రహదారి మధ్యలో గల కల్వర్టులు, వంతెనలు సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్సై భూమన్న పాల్గొన్నారు.

ప్రజా పాలనతోనే మెరుగైన సేవలు

నవతెలంగాణ-జైపూర్



రాష్ట్ర ప్రజలకు చేరువగా సేవలందించడం కోసం కాంగ్రెస్ ప్రజా పాలన చేపట్టిందని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం మండల పరిధిలో పర్యటించారు. ఈ సంధర్భంగా కుందారం గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వివేక్ సమక్షంలో గ్రామానికి చెందిన మత్సకారులు కుటుంబ సభ్యులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచిపోగా ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు వచ్చినందున అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు. కాగా చేపల పెంపకం కోసం స్థానికంగా ఏర్పాటు చేసుకున్న చేపల చెరువుల్లోకి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వార నీటిని సరఫరా చేయడానికి కృషి చేయాలని స్థానిక మత్సకారుల సంఘం అధ్యక్షుడు భూతగడ్డ బాలయ్య కోరారు. అదేవిధంగా నిర్మాణపు దశలో ఉన్న మత్సకారుల కుల దైవమైన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



మండలంలోని లింగుగూడ, మామిడిగూడ, జంబుల్‌ధరి, దార్‌లొద్ది, గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకుడు కుమ్ర రాజు ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వం మా ఆదివాసులకు అందరికీ వారం రోజుల్లో రైతుబంధు అకౌంటులో జమ అయ్యేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుబంధు రావడం లేదని అన్నారు. మంచి చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ఓటు వేస్తామని ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు అనుకుంటున్నారన్నారు. రైతులకు సాగునీటి వసతి లేదని, వర్షాధార పంటలు పండించడం తప్ప వేరే మార్గం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్ర మోతీరాం, మాజీ సర్పంచ్లు సిడాం లక్ష్మణ్, దుర్వ రామచందర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకల్లో అన్నదానం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



మండల కేంద్రంలో బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం దళిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ గోడం నగేష్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అధ్యక్షులు సొన్ కాంబ్లే మనోహర్, సునీల్, కామరాజ్, పవార్ శివాజీ సంయుక్తంగా భీమ్ ఆర్మీచే గౌరవ త్రిశరన్, పంచశీల, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంజి చౌరస్తా నుంచి ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు.

అంబేద్కర్ వల్లనే బడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

భారతరత్న బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈ నాడు బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆమె హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంతోనే అణగారిన వర్గాలకు రిజర్వేషన్‌లు కల్పించడం జరిగిందన్నారు. ఆ మహనీయుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. దళిత, గిరిజనులకు సంక్షేమ పథకాలు అందినప్పుడే ఆయనకు నిజమైన నివాళ్లని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు మనోహర్, కామరాజ్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.


గంజాయి నిర్మూలనే లక్ష్యం



నవతెలంగాణ-నార్నూర్

గంజాయి నిర్మూలనే లక్ష్యమని గాదిగూడ ఎస్సై మహేష్ అన్నారు. ఆదివారం గాదిగూడ మండలంలోని లోకారి(బి) గ్రామంలో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్, సీఐ రహీం పాషా ఆధ్వర్యంలో నార్నూర్ ఎస్సై సీహెచ్ రవి కిరణ్, సిబ్బంది బృందంగా ఏర్పడి జిల్లా సీసీఎస్ పోలీసులతో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. పోలీసులు తనిఖీ చేయగా ముగ్గురు వ్యక్తుల వద్ద నుంచి రూ.30 వేల విలువ చేసే, ఒక కిలో గంజాయిని పోలీసు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వారిపై గాదిగూడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. గంజాయిని పండించి, రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం గంజాయి వినియోగం అక్రమ, రవాణా, మాదక ద్రవ్యాల విషయంలో ప్రత్యేక ప్రణాళికలు రచించి, రాష్ట్రంలో గంజాయి నిర్మూలన లక్ష్యంగా పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గంజాయి, మాదకద్రవ్యాలకు వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. వారి వెంట నార్నూర్, గాదిగూడ ఎస్సైలు పోలీసు సిబ్బంది ఉన్నారు.

మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన



నవతెలంగాణ-దస్తురాబాద్

మండలంలోని బుట్టాపూర్, రేవోజీపేట్, మున్యాల్, దస్తురాబాద్ గ్రామాల్లో ఆదివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విస్తృతంగా పర్యటించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణను ప్రతి ఒక్కరు ఆదరించాలని అన్నారు. అలాగే రేవోజీపేట్ గ్రామంలో వారికి కేటాయించిన భూమి కబ్జా అవుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్, ఎంపీపీ సింగారి కిషన్, పీఏసీఎస్ చైర్మెన్ రమేష్‌రావ్, ఆనంద్, రంజిత్, నరేష్, వెంకటేష్, రాజేందర్, వెంకన్న పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఫ్రెండ్స్ యూత్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో ఆదివారం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు యూత్ అధ్యక్షులు నల్ల నవీన్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా తమ మిత్రుడు మైని అరుణ్ కుమార్ జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సంతోష్, గంగదాసు, లోకేష్, సాయినాథ్, వేణు, మధు, శివ, హరి, అభిలాష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నిజాంసాగర్

మహ్మద్‌నగర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1989-1990 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్టు చింతకింది సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాటి ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులతో వచ్చి అందరిని కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నామని ఆయన అన్నారు. అందరం ఒకే చోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్, డాక్టర్ మధు, పూసల సత్యం, సిహెచ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కాగజ్‌నగర్: సీఐటీయూ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు



కాగజ్‌నగర్ : నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు



రెబ్బెన : కేక్‌కట్ చేస్తున్న జీఎం డి. రవి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. పలు అంబేద్కర్ సంఘాలతో పాటు రాజకీయపార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నాయి. స్థానిక అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు అంబేద్కర్ సంఘాల నాయకులతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, ఎమ్మెల్సీ దండె విఠల్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, కాంగ్రెస్ నాయకుడు రావి శ్రీనివాస్ తదితరులు వేర్వేరుగా అంబేద్కర్‌కు నివాళులర్పించారు. సర్దార్‌బస్తీలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే హరీష్‌బాబు పూలమాలలు వేశారు. బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, నాయకులు ముత్తు అశోక్, వీరభద్రచారి, గొర్రె వెంకటేష్, కొండ తిరుపతి, మేడి కార్తీక్ పాల్గొన్నారు. ఎంఐఎం పట్టణ అధ్యక్షులు అబ్దుల్ ముబీన్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. స్థానిక ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద అధికారులు సిబ్బంది నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగరాజు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ తుకారాం, ఏడీఈ శ్రీనివాస్, 327 యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, ఎమ్మాజి సతీష్, నాయకులు జగన్, శ్రీనివాస్, రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి అశోక్‌తో పాటు జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్‌లు అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. స్థానిక రిటైర్డ్ ఉద్యోగ సంఘం భవనంలో రిటైర్డ్ ఉద్యోగులు అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం జయదేవ్, సభ్యులు శివప్రసాద్, బి నర్సయ్య, తాజుద్దీన్, ఎం సుభాష్, పురుషోత్తం, షేక్ మహబూబ్, రాజేశ్వర్, నారాయణ, అన్వర్ అహ్మద్ పాల్గొన్నారు. స్థానిక సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, సభ్యులు ఎల్లాగౌడ్, వాహబ్, పురుషోత్తం, ఎం రాంబాబు, జగదీశ్వర్, చిన్నా, సీహెచ్ రామయ్య పాల్గొన్నారు.

సీఐటీయూ కార్యాలయంలో..

కాగజ్‌నగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం యూనియన్ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ కుల నిర్మూలన కోసం అంబేద్కర్ ఆనాడే పని చేశారని, ప్రస్తుత రాజకీయాలు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. నేడు అధికారంలో ఉన్న ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, సంఘ్‌పరివార్ శక్తులు అంబేద్కర్ భావజాలం, ఆచరణకు పెద్ద ఆటంకంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంజం ఆనంద్ కుమార్, శంకర్, సంజీవ్, రమేష్, సాయికృష్ణ, ఊట్ల రవి, సాయి పాల్గొన్నారు.

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం డి రవి కేక్‌కట్ చేశారు. ఇందులో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఎస్ ఓ టు జీఎం నరేందర్, ఖైరగూడ ప్రాజెక్ట్ ఆఫీసర్ వీరన్న, ఎస్సీ ఎస్టీ గోలేటి అధ్యక్షులు, అంబేద్కర్ వీటీసీ మేనేజర్ రమేష్ పాల్గొన్నారు

కాగజ్‌నగర్ రూరల్ : మండలంలోని గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినంతరం పంచశీల జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్యా లయాల్లో కార్యదర్శులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని చింతగూడలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాసరావు, సీతానగర్‌లో ఎంపీటీసీ చునార్కర్ జమునమహేష్, ఈజ్‌గాం ఎస్సై రామన్ కుమార్, పంచశీలనగర్‌లో ప్రవీణ్, జగదీశ్, వినాయ్లెగార్డెన్ రోడ్డులో సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు జయదేవ్ అబ్రహాంలు అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రాజ్‌కమలకర్ రెడ్డి, పత్తిపాక శ్రావణ్ కుమార్, వై. శంకరయ్య రతన్, శ్రీనివాస్, ఉప్పుల నరసింహచారి, వాహబ్ భాయ్, శివప్రసాద్, నర్సయ్య తాజుద్దీన్ పాల్గొన్నారు.

దహెగాం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యలయం, ప్రెస్‌క్లబ్‌తో పాటు మండల కేంద్రంలోని వారాంత, బీబ్రా, ఐనం, ఇట్యాల, కొత్మార్, బోర్లకుంట, గెర్రె, గిరవెల్లి తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్‌లో పంచశీల జెండాను ఆవిడష్కరించి అంబేద్కర్ విగ్రహానికీ పూలమాలలు వేసి జర్నలిస్టుల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాదేట రామ్మోహన్, జర్నలిస్టులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్ రూరల్



దహెగాం



కాగజ్‌నగర్

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

నవతెలంగాణ-తలమడుగు

భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు బరంపూర్, సుంకిడి, ఖోడద్, డోర్లి, ఉండం, రుయ్యాడి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో తహసీల్దార్ రాజమోహన్ పాల్గొని, మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కులమతాలకతీతంగా అందరూ గౌరవించాలని తెలిపారు. ఈ దేశంలో ఉన్న విభిన్న కులాలు, మతాలు భాషలను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగాన్ని అందరూ గౌరవిస్తూ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్షులు గోకుంట శ్రీకాంత్, తహసీల్దార్ విశ్వంబర్, ఎంపీటీసీ చంటి, మాల సంక్షేమ సంఘం నాయకులు స్వామి, నేతుల గంగన్న, భూత దేవన్న, కాడే శ్రీనివాస్, రావుల నర్సింగ్, ముత్యాల రవి, దిలీప్ కుమార్, లింగాల రాజన్న, రాకేష్, వసంత్, గొంటిముక్కుల ప్రేమేందర్, శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాల సంక్షేమ సంఘం, బ్ల్యూ భీమ్ యూత్ ఆధ్వర్యంలో...

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు దేవన్న, జిల్లా నాయకులకు కాడే స్వామి, ఎంపీటీసీ చంటి, నేతుల గంగన్న, రాజారెడ్డి, మల్లేష్ శ్రీనివాస్, రవి, రాజారెడ్డి, దిలీప్, మాణిక్‌రావు, అడెల్లు, సంజీవ్, క్రాంతి, రాకేష్ పాల్గొన్నారు.





రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి



నవతెలంగాణ-జైనథ్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నీ వర్గాలకు సమాన న్యాయం కల్పించే విధంగా ఎంతో కష్టపడి జీవితాన్ని త్యాగం చేసి రచించిన భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, దానిని కాపాడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లక్ష్మీపూర్ మహార్ సంఘం ఉపాధ్యక్షులు బద్రే సుభాష్ అన్నారు. ఆదివారం లక్ష్మీపూర్‌లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పంచశీల జెండా ఎగురవేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుద్ధ వందనం పఠించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డీజే చప్పుల్ల మధ్య ర్యాలీ నిర్వహిస్తూ, పెద్దలు, యువతీ, యువకులు, మహిళలు, చిన్నారులు కలిసి నృత్యాలు చేశారు. అనంతరం మహా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బద్రే సుభాష్ మాట్లాడుతూ అందరికీ స్ఫూర్తి, దారి చూపిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. కుల వివక్షను రూపుమాపి పేదలను ఆదుకున్నారు. ప్రపంచంలో అన్నింటికంటే ఎక్కువ విగ్రహాలు అంబేద్కర్‌కు ఉన్నాయన్నారు. కుల వ్యవస్థను దూరం చేయడమే అంబేద్కర్ ఆశయమని ఆయన స్ఫూర్తితో అందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. దళితులకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత అంబేద్కర్‌దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భగత్ భీంరావ్, అశోక్ పాల్గొన్నారు.

కొత్త వైస్ ఛాన్స్‌లర్‌లు వచ్చేవరకు తనిఖీలు చేయొద్దు

నవతెలంగాణ-కామారెడ్డి

కొత్త వైస్ ఛాన్స్‌లర్‌లు వచ్చేవరకు ఎలాంటి తనిఖీలను చేయకూడదని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ దేశంలోనే అత్యంత అవినీతి పరమైన యూని వర్సిటీలలో ముందంజలో నిలిచిందని డాక్టర్ బాలు ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సంవత్సరంలో ఈ ప్రాంతానికి యూనివర్సిటీ వస్తే అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తే అభివృద్ధి ఏమోకానీ అవినీతి మాత్రం తాండవిస్తోందని ఆరోపించారు. ఈ నెల 18 నుంచి తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ బి.ఎడ్ కళాశాలలకు తనిఖీలను నిర్వహి స్తామని పేర్కొనడం జరిగిందని వెంటనే ఈ తనిఖీలను ఆపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత సంవ త్సరం తనిఖీలు చేసి అక్రమాలకు పాల్పడ్డ కళాశాలపైన ఎందుకు చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు తనిఖీలు చేసి ఏమి చేస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో టిఎస్ఎస్ఎఫ్ జహీరాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు అంజల్‌రెడ్డి, రాజు, నవీన్, సందీప్, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

చెత్త కుప్పలు తొలగించారు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మురికి కాలువల పక్కన గల చెత్తకుప్పలను తొలగించారు. మురికి కాలువల్లోని చెత్తాచెదారాన్ని నెల రోజుల క్రితం తీసి పక్కనే కుప్పలుగా వేశారు. వాటిని గ్రామపంచాయతీ అధికారులు పారిశుధ్య కార్మికులచే ట్రాక్టర్ సహాయంతో తొలగించాల్సి ఉన్నా.. తొలగించకపోవడంతో ఆదివారం నవతెలంగాణ దినపత్రికలో 'చెత్త కుప్పల తొలగింపెన్నడో..? అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో పిట్లం గ్రామ పంచాయతీ సెక్రటరీ యాదగిరి స్పందించి చెత్త కుప్పలను కార్మికులతో తొలగించారు.

విద్యుద్ఘాతానికి గురై వ్యక్తి మృతి

నవతెలంగాణ-జన్నారం



విదుద్ఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో ఇప్పలపల్లిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, ఎస్సై రాజవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తాళ్లపెల్లి రాజేశ్(28) తన స్నేహితులతో కలిసి సమీపంలో గోదావరి వద్దకు వెళ్లారు. సరదాగా చేపలు పట్టే క్రమంలో రాజేశ్ విద్యుత్ వైర్ జాయింట్ చేస్తూ నీటిలో దిగుతుండగా, బెడద కృష్ణయ్య అనే వ్యక్తి నిర్లక్ష్యంతో వైర్ రాజేశ్ చేతిలో ఉండగానే తన విద్యుత్ మోటర్ స్టార్టర్లో వైర్లు పెట్టి ఆన్ చేశాడు. ఈ క్రమంలో రాజేశ్ విదుద్ఘాతానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న లక్షెట్టిపేట సీఐ అల్లం నరెందర్ సంఘటన స్థలానికి చెరుకుని వివరాలను తెలుసుకుని, కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

కోటగిరిలో అంబలి కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలో బాటసారులకు వేసవికాలంలో ఇబ్బంది కలగకుండా కోటగిరి గ్రామానికి చెందిన పోల విఠల్ గుప్తా అంబలి కేంద్రాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తారు. దానిలో భాగంగా ఆదివారం అంబలి కేంద్రం ఏర్పాటు చేసి బాటసారులకు అంబలి అందించారు. వారి తల్లిదండ్రులు పోల రాజమణి, పోలా సోమశంకర్ జ్ఞాపకార్థం, పోల రాఘవేంద్ర, దీప్తి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం, అంబలి కేంద్రాన్ని ప్రారంభించినట్టు పోలా విఠల్ గుప్తా పేర్కొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో న్యూహౌజింగ్ బోర్డ్ కాలనిలో సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచశీల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అడహక్ కమిటీ కన్వీనర్ శ్రీ సింగర్ అశోక్, వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న, నాయకులు మేకల మల్లన్న, మెట్టు ప్రహ్లాద్, బోండ్ల మల్లయ్య, సూరం భగవాన్, నల్ల రాజేశ్వర్, ఎల్క రాజు, దాసరి బాబన్న, గడుగు నరేందర్, రాళ్ల బండి శంకర్, తొగరి భాస్కర్, కొప్పుల రమేష్, పాశం రాఘవేంద్ర, మేదరి స్వామి, సంటి రవి, బొబ్బిలి స్వామి, ఏర సుదీర్ పాల్గొన్నారు.

